ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## నిరంతరాయంగా వెలుగుతున్న వీధి దీపాలు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ రామాలయం రోడ్డు మరియు అంతార్గం రోడ్డులోని వీధి దీపాలు గత కొన్ని రోజులుగా రాత్రి, పగలు అనే తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతున్నాయని స్థానికులు తెలిపారు. జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ లో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు నిరంతరాయంగా వెలగడం వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని ఇట్టే అర్థం అవుతుందని, విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని విద్యుత్ అధికారుల తీరుపై పలువురు అగ్రహం తెలియజేస్తున్నారు.

**జగిత్యాల ఎఈ అనిల్ :** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ రామాలయం రోడ్డు మరియు అంతార్గం రోడ్డులోని వీధి దీపాలు గత కొన్ని రోజులుగా రాత్రి, పగలు అనే తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతున్నాయని జగిత్యాల ఎఈ అనిల్ వివరణ అడగగా సమస్యను గురించి పూర్తిగా తెలుసుకొని వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని అన్నారు.

# నేడు ఎడపల్లిలో సద్దుల బతుకమ్మ



## 65ఏండ్లుగా ఆనవాయితీ ✻ ఆడపడుచుల కోసమే ఆలస్యంగా బతుకమ్మ



**ప్రజాపక్షం/ఎడపల్లి:** పండగపూట ఇంట్లో ఆడపడుచులు ఉంటే ఆనందం రెట్టింపు అవుతోందని ఆలస్యంగానైనా వారి సమక్షంలో పండగ జరుపుకోవాలనే సంప్రదాయం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో ఆనవాయితీగా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా దసరా పండుగకు ముందు బతుకమ్మ పండగను నిర్వహిస్తారు. కానీ ఎడపల్లి మండల కేంద్రంలో మాత్రం అలా జరుపుకోరు. దసరా అనంతరం ఐదు రోజులకు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. 65ఏండ్లకు పైగా వస్తున్న ఆచారాన్ని నేటికి కొనసాగిస్తున్నా రు. ఇందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిఏటా దసరా తరువాత పౌర్ణమికి ముందు ఇక్కడ భిన్నంగా బతుకమ్మ పండగ నిర్వహిస్తారు. సుమారు 2వేలకు పైగా బతుకమ్మలను పేర్చి ఆడతారు. స్థానికులు తెలిపిన రెండు కథలు వేర్వేరుగా ప్రచారంలో ఉన్నాయి. వీటి ఆధారంగానే బతుకమ్మను కొనసాగిస్తున్నారు.

**దసరా తరువాత ఐదు రోజులకు బతుకమ్మ నేపథ్యం...**

పూర్వకాలంలో ఎడపల్లి సంస్థానం దేశ్‌ముఖ్‌ల పాలనలో ఉండేది. ఏడు గ్రామాలు వీరి పాలనలో కొనసాగేవి. దసరా పండగకు పుట్టింటి ఆడపడుచులు అత్త వారింట్లో ఉంటారు. దీంతో ఎడపల్లిలో దసరా అనంతరం భిన్నంగా బతుకమ్మ పండుగ నిర్వహించడానికి ఒక కథనం ఉంది. దసరా పండగకి ఆడపడుచులు అత్తవారింట్లో ఉంటారు. దసరాకు ముందు బతుకమ్మ పండగ నిర్వహిస్తే ఆడపడుచులందరూ వచ్చే అవకాశం ఉండదని పూర్వకాలంలో ఈ ప్రాంతాని పాలించిన రాణి నూతన సంస్కృతికి నాంది పలికారని ప్రచారంలో ఉంది. దసరా తరువాత బతుకమ్మ పండగ నిర్వహిస్తే ఆడపడుచులతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఇంటి కోడళ్ల అందరూ ఐక్యతగా పండగలో పాలుపంచుకుంటారు. అందరితో కలిసి పండగని ఘనంగా నిర్వహించుకోవచ్చనే భావనతో దసరా తరువాత 5వ రోజు పౌర్ణమికి ముందు బతుకమ్మను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

**బతుకమ్మకు ఏర్పాట్లు..**

బతుకమ్మ పండగ కోసం గ్రామస్తులు పది రోజుల ముందు నుంచే గునక పూలను సేకరిస్తారు. వీటితో పెద్ద పెద్ద బతుకమ్మలను తయారు చేస్తారు. ఒక్కో బతుకమ్మను నిలువెత్తు కంటే ఎత్తుగా పెద్ద పెద్దగా చేయడానికి పోటీ పడతారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాలు ఉండటంతో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆ రోజు సాయంత్రం 4గంటలకు గడివద్దకుమహిళలు చేరుకుంటారు. ముందుగా గడి ముందర ఉన్న హనుమంతుని గుడి వద్దకు మహిళలు బతుకమ్మలతో చేరుకుంటారు. గంటసేపు బతుకమ్మ ఆట ఆడిన తరువాత గైనిలోకి తీసుకెళ్లి అక్కడ ఆడిన తరువాతచెరువుకట్టపైనిమజ్జనానికి తీసుకెళ్తారు.

**ఆనవాయితీగా వస్తుంది...రామారావు దేశ్‌ముఖ్, ఎడపల్లి**

మా గడిలో తాతల కాలం నుంచి బతుకమ్మ ఆటను ఆడుతున్నారు. ముందుగా ఇక్కడే మొదలయ్యేది. గతంలో జరిగిన సంఘటన వల్ల దసరాకు ముందు కాకుండా దసరా తరువాత జరపాలన్న ఉద్దేశ్యంతో ఆనవాయితీగా కొనసాగిస్తూ వస్తున్నారు. మహిళలు, గ్రామ ఆడపడుచులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలి.

## బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేస్తున్న ముత్యం అరెస్ట్

### వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్



**ప్రజా పక్షం /వేములవాడ టౌన్:** గాంధీనగర్ చెందినటువంటి వొటకారి మధు అనే వ్యక్తి వేములవాడ పట్టణ పరిధిలోని ఫస్ట్ బైపాస్ లో తన స్వంత భూమిలో ఇల్లు నిర్మించుకుందామని అనుకోగా, గాంధీనగర్ కు చెందిన కొండ్లెపు ముత్యం అను వ్యక్తి మధు దగ్గరికి వచ్చి తను ఇల్లు కట్టుకోవడానికి మున్సిపల్ కార్యక్రమం నుండి అనుమతి ఇప్పిస్తానని నమ్మించి 59,000/ రూపాయలు తీసుకోని, ముత్యం అనే వ్యక్తి మధుకు ఎంతకీ పర్మిషన్ ఇప్పించకపోవడంతో మధు తనకు తానుగా మున్సిపల్ కార్యాలయం నుండి పర్మిషన్ తీసుకొని ఇల్లు పనులు మొదలు పెట్టగా కొండ్లెపు ముత్యం,మధు దగ్గరికి వచ్చి రెండు లక్షలు ఇవ్వాలని ఇవ్వనిచో ఇల్లు కట్టనివ్వనని, మధుని, మధు కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించాగా మధు భయపడి 50,000/ రూపాయలు ముత్యంకు ఇచ్చాడు. మిగతా డబ్బులు కూడా ఇవ్వమని బేధిరించగా మధు ఫిర్యాదు మేరకు ముత్యం పైకేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ తెలిపారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం పనితీరు ఉండాలి

### ప్రభుత్వ విప్ అడ్లూరి



**ప్రజాపక్షం / ధర్మపురి :** నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుల రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా ధర్మపురి మార్కెట్ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం మార్కెట్ యార్డు ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. నూతన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా చిలుముల లావణ్య లక్ష్మ ణ్, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, డైరెక్టర్లుగా గంధం రాజయ్య, ఎండి. రఫియొద్దిన్, వంకుడోతు గీతాంజలి విజయ్, మెరుగు పరశురాం, తొట్ల రాజయ్య, యెన్నం మధుకర్ రెడ్డి, తాండ్ర అశోక్ రావు, ఏనుగు జోగిరెడ్డి, రామడుగు రవి, కాసెట్టి రాజేష్, గునిశెట్టి అంజయ్య, దైత శ్రీనివాస్‌లచే జిల్లా మార్కెట్ అధికారి డి. ప్రకాష్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా నియామకమైన పాలకవర్గ సభ్యులను అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, జీవన్ రెడ్డిలు సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మ ణ్ కమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలన సాగించారని తెలిపారు. తప్పతాలు పేరిట మోసం చేశారని అన్నారు. నా వెంట కాంగ్రెస్ పార్టీ వెంట కష్టకాలంలో అండగా ఉన్న ప్రతి ఒక్క నాయకునికి అవకాశం వస్తుందని, దశల వారీగా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ధర్మపురి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. రుణమాఫీ దాదాపు పూర్తి అయింది మిగిలిన వారికి కూడా చేస్తామన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం అనంతరం మనం పొందాలనుకున్న ఫలాలు పొందడంలో జాప్యం జరిగిందని, వాటిని తిరిగి సాధించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే లక్ష్మ ణ్ కుమార్ కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం పాలనను నన్ను మరిపించే విధంగా పని చేస్తున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మార్కెట్ పాలకవర్గం పైన ఉంటుందని, ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. దేశంలో బిజెపి పాలిత ప్రాంతాల్లో ఎక్కడైనా రుణ మాఫీ అమలు చేశారా అని, కేవలం కాంగ్రెస్ పాలిత ప్రాంతంలోనే రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. చెగ్యాం బాధితులకు పరిహారం అందించడం, గత ప్రభుత్వంలో సాధ్యం కాలేదని, నైట్ కాలేజిని తిరిగి ప్రారంభించిన ఘనత ఎమ్మెల్యే లక్ష్మ ణ్‌కుమార్‌కే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, వెల్గటూర్, గొల్లపల్లి, బుగ్గారం, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, శైలేందర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, వేముల సుభాష్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు వేముల రాజేష్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట;**పట్టణంలోని బోయవాడకు చెందిన దూసముడి చిన్న రాజయ్య అనే 69 సంవత్సరాల వృద్ధుడు అనారోగ్యంతో పంటకు కొట్టే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు ఎస్: పి. సతీష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మృతునికి గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆపరేషన్ చేపించుకొని మందులు వాడుతున్నాడు. ఒకవైపు అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో తన భార్య వయస్సు పై బడి అవగుణంలో పడిచెప్పిందే చెప్పడం చేసిన పనే చేయడంతో చాలా ఇబ్బంది పడుతూ రెండు సమస్యలు మనసులో పెట్టుకుని బాధపడుతూ మనస్థాపంతో ఆత్మహత్య చేసుకునిచనిపోయాడని మృతుని కొడుకు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## గ్రామాల్లో దోమల బెడదను నివారించాలి

**ప్రజాపక్షం/మోర్తాడ్:**బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాల్లో దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల ఎక్కువగా ఉండటంతో ప్రజలు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడుతున్నారు. దీంతో సామాన్యులు రోగాలను నయం చేసుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఫాగింగ్ యంత్రాల ద్వారా దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా సంబంధిత మండల జిల్లా స్థాయి అధికారులు స్పందించి దోమల నివారణకు తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కంప్యూటర్ కోర్సులు ప్రారంభం



**ప్రజాపక్షం/మందమర్రి:**సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల పక్క ఉన్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో జిఎం జి. దేవేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని డిటిపి కంప్యూటర్ కోర్సులను ప్రారంభించారు. సింగరేణికి చెందిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ (ఎస్డిటిసి), రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రినియర్షిప్ (ఆర్డిఎస్డిఇ) హైదరాబాద్ వారిచే సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిబిరంను స్థానిక నిరుద్యోగ యుత సద్వినియోగం చేసుకోవాలని జిఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్‌రెడ్డి, ఎఐటియూసి మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరి శేలేంద్ర సత్యనారాయణ, డిజిఎం ఇ అండ్ వై వెంకటరమణ, మందమర్రి వీటిసి మేనేజర్ గుండేటి శంకర్, అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, కంప్యూటర్ శిక్షకుడు బెంజమిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గ్గామాత శోభాయాత్ర



**ప్రజాపక్షం/బాన్సువాడ :**బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14వ వార్షికోత్సవ దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆదివారం లడ్డు లక్కీ డ్రాలో పట్టణానికి చెందిన కేశెట్టి శ్రీనివాస్ గుప్తా దంపతులు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పాటు, సామూహిక కుంకుమార్చన, సాయంత్రం లలిత సహస్ర నామ కార్యక్రమాలు నిత్యం నిర్వహించడంతోపాటు రాత్రి భజన కార్యక్రమం, దాండియా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కాలనీ పెద్దలు, యువకులు మహిళలు ఐకమత్యంతో దుర్గా మాత వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. నిమజ్జన శోబాయాత్రలో భాగంగా మహిళలు దాండియా, బతుకమ్మ, దుర్గామాత వేషధారణలో చిన్నారుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో కౌన్సిలర బాడి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, జ్ఞానేశ్వర్, పవన్, జనార్ధన్, యాదగిరి గౌడ్, భక్తులు, మహిళలు, దుర్గా సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 51 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి;**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ ఎం.మకరంద్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 51 ఫిర్యాదులు అందాయి., జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కమీషనర్ మకరంద్ దృష్టికి, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కమీషనర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### బాల్యం ఒక మధుర జ్ఞాపకం
### కలిసి పంచుకునే కలల ప్రపంచం



**ప్రజా పక్షం /వేములవాడ రూరల్:** బాల్యం ఒక మధుర జ్ఞాపకం కలసి పంచుకునే కలల ప్రపంచం జెడ్.పి .హెచ్ .ఎస్ హైస్కూల్ శాత్రజుపల్లి 20022003 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కలిసికొని బాల్యంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. దాదాపు 21 సంవత్సరాల తర్వాత కలుసుకొని పూర్వపు రోజులను గుర్తు చేసుకున్నారు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు అర్చన, సుజాత, సరిత, రమ్య, కవిత, గౌతమి, సుజాత, కవిత, సునీత, గుడిసె అనిల్, ముసుకు సంతోష్ రెడ్డి, గుడిసె వినోద్, దాసరి ప్రవీణ్, గుడిసె అనిల్ కుమార్, సామనపల్లి యువన్, లింగాల రాకేష్, శ్రావణ్ ఎండి షబ్బీర్, మహేందర్, గుడిసె ప్రభుదాస్, పెంట అశోక్, సందరగిరి ప్రకాష్, లింగంపల్లి ఆంజనేయులు, లింగాల పోలు, గుడిసె ప్రభాకర్, పొన్నాల శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా నృత్య శిక్షణా క్యాంపు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలో దసరా సెలవుల సందర్భంగా మోక్షిత డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు డ్యాన్స్ మాస్టర్ డోంగ్రే సంతోష్ ఉచితంగా నృత్య శిక్షణ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ హైస్కూల్, శిశుమందిర్ స్కూల్, భట్టుపెల్లి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా నృత్య శిక్షణ వచ్చ నేర్చుకుంటున్నారని వారు తెలిపారు. సోమవారం జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ ఉచితంగా డ్యాన్స్ చేర్పించడం చూసి డ్యాన్స్ మాస్టర్‌ను అభినందించారు. వచ్చేనెల పిల్లలతో నృత్యప్రోగ్రాంని నిర్వహించి శిక్షణకు వచ్చిన ప్రతీ ఒక్క విద్యార్థికి ప్రశంస పత్రంను అందించడం జరుగుతుందని డ్యాన్స్ మాస్టర్ డోంగ్రే సంతోష్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరి సస్పెండ్

**ప్రజాపక్షం/ ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సంగెం వంశీ అనే యువకుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా వ్యవహరిస్తు పార్టీలోని సీనియర్ నాయకుల వారి కుటుంబ సభ్యుల మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నాడు అని తెలిసి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సంగెం వంశీ ని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. వంశీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, గత కొద్ది నెలలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పలు రకాల పోస్టులు చేస్తూ కించపరుస్తున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీకి వంశీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం ,ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ప్రకటించారు.

## ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సురేష్ తెలిపారు.ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు చేరవేసేందుకు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసేందుకు కోసం సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు సమావేశాలకు గ్రామస్తులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్



**ప్రజాపక్షం/ముత్తారం :**ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రా మంలో మాజీ సర్పంచ్ జక్కుల సదానందం తల్లి రాంబాయి ఇటీవలే అనారోగ్యంతో మరణించగ వారి కుటుంబాన్ని మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు సోమవారం పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు,తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉదయం నుండె ఆలయ కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకుని, ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామివారలను దర్శించుకుని తరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందుల తలెత్తకుండా ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఈవోలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, గజవెల్లి రమేష్‌బాబు, సూపరిండెంట్ తిరుపతిరావు, పీఆర్వోలు ఎడ్ల శివసాయి, అశోక్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పాఠశాలల ఎంపికకు కౌన్సెలింగ్

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్;**డీఎస్సీ2024లో ఉద్యోగం నియామక పత్రాలు పొందిన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం రోజున పాఠశాలల ఎంపిక కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి)లోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగే కౌన్సిలింగ్ కు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఏ.రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.డీఎస్సీ2024లో ఉద్యోగ నియామక పత్రాలు పొందిన స్కూల్ అసిస్టెంట్లు,భాషోపాధ్యాయు లు, వ్యాయామ ఉపాధ్యాయులకు మంగళవారం రోజున ఉదయం 11గం లకు,ఎస్జీటీలకు అదే రోజు మధ్యాహ్నం 1గం కు జరిగే పాఠశాలల ఎంపిక కౌన్సిలింగ్ కు తమ అన్ని ఒరిజినల్ ధృవపత్రాలతో అభ్యర్థులు మాత్రమే హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

## అభయాంజనేయ దేవాలయానికి లైట్స్ బహూకరణ

**ప్రజాపక్షం/రామగిరి:**రామగిరి మండలంలోని పన్నూరు గ్రా మ ంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి పన్నూరు గ్రామానికి చెందిన జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఇజ్జగిరి.రాజు వారి తల్లిదండ్రులుకీ.శే. ఇజ్జగిరి యశోద రాయమల్లు జ్ఞాపకార్థం సోమవారం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి డిస్కో లైట్ అందచేశారు.

# చలో హైదరాబాద్



**ప్రజాపక్షం/రామడుగు:**ఎస్సీ 57 ఉపకులాల జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం పిలుపు మేరకు ఈ నెల 21న హైదరాబాదులోని ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో జరిగే ఎస్సీ ఉపకులాల ఛలో హైదరాబాద్ నిరసన దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఔషదం రవీందర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ ఉపకులాల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఉపకులాల కుల ధ్రువీకరణపత్రాలుఆర్డీవో ద్వారా కాకుండా తహసీల్దార్ ద్వారానే ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాయిల లక్ష్మి నర్సయ్య,పరమేశ్వర్, మాంగ్ మర శంకర్, మాస్టిన్ గడ్డం సమ్మయ్య తదితరులున్నారు.

## పెరటి కోళ్ళ పంపకం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట** :మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామంలో ఇందిర మహిళ శక్తి లో భాగంగా పెరటికోళ్ళ పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు.సోమవారం శ్రీకాంత్ బ్యాక్ యార్డ్ లింకేజి ద్వార ఫౌల్ట్రీ మదర్ యూనిట్లు భాగంగా ఐదు నుండి ఆరువారల కోడి పిల్లలను అన్ని గ్రామసంఘాల లోని స్వయం సహాయక అ ర్హత గల సభ్యులకు కోడిపిల్లలను స్త్రీనిధి ఋణాల కోడిపిల్లలను అందిస్తున్నట్లు ఏడీఆర్‌డీవో శ్రీనివాస్,డీపిఎంపద్మయ్య,సుధారాణి ,ఏపియం మల్లేషం,మండల సమైఖ్య అధ్యక్షురాలుజ్యోతికోడిపిల్లలనుఅందించారు,సెర్ఫ్ కార్యాలయం, సీసీలకు,వీవోఏలకు,బ్యాంక్ లింకేజి ఎంటర్ ప్రైజెస్ లోకోస్,కల్పతిదిది,అకౌంటింగ్,మహిళాశక్తి సమీక్షసమావేశం నిర్వహణ జరిపారు .

## గీత కార్మికులకు పరికరాలు పంపిణీ

**ప్రజాపక్షం/లోకేశ్వరం** :రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికుల ప్రాణరక్షణకు అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలను మండలంలోని అయ గ్రామాల కల్లు గీత కార్మికులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అందజేశారు.స్థానికఎమ్మెల్యేమండల కేంద్రంలోరైతువేదికలోబీసీవెల్ఫేర్,ఎక్సైజ్ శాఖలఆధ్వర్యంలోప్రత్యేకకిట్లు పంపిణీ చేశారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన సత్తు మల్లయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి** : సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత వాటిని పరిష్కరించాలని వివరించారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దని స్పష్టం చేశారు. ఆయా శాఖలకు రెవెన్యూ శాఖకు 27, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 4, ఉపాధి కల్పన శాఖకు 3, ఎస్సీ కార్పోరేషన్, వ్యవసాయ శాఖ, నీటి పారుదల శాఖకు రెండు చొప్పున, ఎంపిడివో తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, సర్వే అటవీ శాఖ, ఎల్‌డిఎం, సెస్ శాఖలకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతిని స్త్రీ దేవత రూపంలో ఆరాధించే సంస్కృతే బతుకమ్మ



**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్** : దసరా పండగకు ముందు ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండగను నిర్వహిస్తారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ఈ సంబరాలు ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజులు ఆడబిడ్డలు అందరు బతుకమ్మను ఒక్కో రోజు ఒక్కో పేరుతో పిలుస్తూ బతుకమ్మ పండగ జరుపుకుంటారు. జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బతుకమ్మను అన్ని రకాల పూలతో పేర్చి బతుకమ్మగా తయారు చేసి పూజలు చేసి వడకట్టులో బతుకమ్మ బావి వద్ద బతుకమ్మ అడిపడి అంగరంగా వైవభంగా సద్దుల బతుకమ్మను జరుపుకుంటామని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యమంలో మహిళలు, ఆడపిల్లలు ఎంతో గొప్పగా నిర్వహించి వెళ్లి రా బతుకమ్మ వెళ్ళిరా గౌరమ్మ మామ్మలిని చల్లగా చూడమ్మా అని ఆడబిడ్డలందరు బతుకమ్మను మహిళలు, ఆడపిల్లలు నిమర్జనం చేస్తారు గ్రామ పెద్దలు తెలిపారు. మోతే గ్రామంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని గ్రామ పంచాయితి అధికారులు తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ రాని వారికి జమ




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని పార్క్, నర్సరీ లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు వేల రూపాయలు లాభాల్లో వాటా యాజమాన్యం చెల్లించలేదని కార్మికులు ఏఐటియుసి దృష్టికి తీసుకరాగ, వెంటనే సోమవారం రోజున ఈ విషయమై సంబంధిత ఆర్జీ వన్ అధికారుల తో మాట్లాడడంతో అధికారులు వారికి సంబంధించిన ఐదు వేల బోనస్ ను కాంట్రాక్టర్ ల ఖాతాలో జమ చేయడం జరిగిందని, కాంట్రాక్టు కార్మికులకు మంగళవారం రోజున బ్యాంకు లలో ఇట్టి బోనస్ డబ్బులు జమ చేయడం జరుగుతుందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు . అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఆబ్సెంట్ అయితే ఫైన్ వేయడం జరుగుతుందని. దానిని రద్దు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కనుక కాంట్రాక్టు కార్మికులు ఏఐటియుసి కృషిని గమనించాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న హిందూ ఉత్సవ సమితి సభ్యులు..



**ప్రజాపక్షం/ఖానాపూర్** :నేటి సమాజ.ంలో మానవత్వం ఇంకా బతికే ఉంది అని మరో మారు నిరూపించిన ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు నిన్నటి రోజు ఖానాపూర్ పట్టణాల్లో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో భాగంగా రామనగర్ కి చెందిన గుమ్ముల అశోక్ 2 తూలాల బంగారు అభరణం కోల్పోయారు.ఉత్సవాలు ముగించిన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సురేష్ ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యాం సభ్యులు తుమన్నపెల్లి లక్ష్మణ్ కృష్ణ వారికి దొరికిన 2 తులాల బాంగారు చైన్ వారివద్ద దొరికిన 2 తులాల బంగారు చైన్ వారివద్ద ఉండగా బంగారం కోల్పోయిన వ్యక్తి సోషల్ మీడియా దర్వ వచ్చిన సారాంశాన్ని వాట్సాప్ వేదికగా కలేరి దివాకర్ స్పందించి ఇట్టి విషయాన్ని తన మిత్రుడు శ్యాం తెలుపగా వెంటనే స్పందించి రామ్ నగర్ యూత్ అధ్యక్షుడు నిమ్మల సాయి తెలుపగా పెద్దల సమక్షంలో అట్టి బంగారు చైన్ బాధితద గుమ్ముల అశోక్ అదజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకటేశ్వర్లు కరిపి శ్రీను,కరింగుల సుమన్,అశోక్ తదితరులు ఉన్నారు.

## దుకాణం ధ్వంసం కేసులో 14 మందికి రిమాండ్

### డిఎస్‌పి రామానుజం గొడవలో పాల్గొన్న మరికొంత మందిని త్వరలోనే అరెస్టు చేస్తాం



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్** :ఆదివారం రాత్రి కాగజ్‌నగర్‌లోని ఇఎస్‌ఐ వద్ద మరియు మేయిన్ మార్కెట్ ఫ్లై ఓవర్ సమీపంలోని జ్యూస్ సెంటర్ వద్ద జరిగిన గొడవలో 14 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజం వెల్లడించారు. ఈ గొడవలో పాల్గొన్న మరికొంత మందిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఎటువంటి సమస్యలు, గొడవలు చెలరేగినా, ముందుగా పోలీసులకు సమాచారం అందజేయాలని అన్నారు. చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోవడం నేరమని పేర్కొన్నారు. మతవిద్వేశాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించినా లేదా మనసామరస్యానికి భంగం కలిగేలా వ్యవమరించినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వ్యక్తిపై దాడి కేసు నమోదు

**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామంలో దుర్గామాత నిమజ్జన ర్యాలీలో ఓ వ్యక్తిపై దాడి కేసు నమోదయినట్లు గంగాధర ఎస్సై జి.నరేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం దుర్గామాత నిమజ్జన ర్యాలీలో మహిళలు కోలాటం ఆడుతున్న క్రమంలో రావుల సత్తయ్య అనే వ్యక్తి మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించినందుకు గాను రావుల సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశాడు. దీంతో అందరి ముందు అవమానించాడనే కోపంతో రావుల సత్యనారాయణపై రావుల సత్తయ్య అనే వ్యక్తి దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ క్రమంలో బాదితుడైన రావుల సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై జి.నరేందర్ రెడ్డి తెలిపారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ‘ట్రినిటీ’ విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో కరీంనగర్ ట్రినిటీ కళాశాల విధ్యార్థి సిహెచ్ ఆదిత్య అత్యంత ప్రతిభ కనబరిచి తెలంగాణలోని హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి వీర అభిమన్యు వ్యాయామశాల గంగపుత్ర సంఘం జియాగూడలో జరగబోయే రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు ట్రినిటీ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు రాష్ట్రస్థాయికి ఎంపికైన విధ్యార్థి ఆదిత్యను కళాశాల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడాపోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేక మంది విధ్యార్థులు ట్రినిటీ గ్రూప్ ఆఫ్ కాలేజీల నుంచి వివిధ క్రీడాంశాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విధ్యార్థిని అభినందించారు.

## క్రీడాకారుల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాం

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్** : సుల్తాన్ బాద్ లో క్రీడాకారుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని మున్సిపల్ చైర్స్ పర్సన్ గాజుల లక్ష్మి రాజామల్లు అన్నారు.యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్ టార్చ్ ర్యాలీని సుల్తానాబాద్ చేరుకోగా పెద్దపల్లి శాసన సభ్యులు శ్రీ చింతకుంట విజయరమణారావు తోకలిసి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలీ పట్టణ వీధులగుండా కొనసాగించారు. ప్రభుత్వం చదువుతో పాటు విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించేందుకు ఎంతో ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతోందని, యువత ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు.

## ధ్వజస్థంబం పునఃనిర్మాణంకై విరాళం

**ప్రజాపక్షం/గొల్లపల్లి**;జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గల కళ్యాణ రామచంద్ర స్వామి దేవాలయం ముందు ఉన్నటువంటి ధ్వజ స్తంభం పూర్తిగా శిథిలావస్థలో ఉందని తెలియడంతో గొల్లపల్లి నవదుర్గా సేవా సమితి యూత్ సభ్యులు అట్టి ధ్వజ స్థంభం పునః నిర్మాణం కొరకు ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్యకు ఆలయ పురోహితులు తిరుణాహరి సత్య నారాయణ చేతుల మీదుగా నవదుర్గా సేవా సమితి సభ్యులు 50016రూ.లు చందా రూపకంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అడవి తల్లిని అడ్డంగా నరికివేస్తున్నారు



**ప్రజాపక్షం/మల్లాపూర్** : రాయికల్ రేంజ్ లోని మల్లాపూర్ సెక్షన్ పరిధిలో గ్రామాలను ఆనుకుని ఉన్న అడవులను రక్షించడంలో ఫారెస్టు అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. మల్లాపూర్, గొర్రెపల్లి, వాల్గొండ గ్రామాలను ఆనుకుని సమృద్ధిగా పెరిగిన అడవులపై కన్నేసి అటవీ సంపద అయిన  చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారు. దీనంతటికి ప్రధాన కారణం, ఫారెస్టు అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా.. లేక మరేమైనా కారణాలు ఉన్నాయా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పొద్దంతా అడవుల్లో తిరుగుతూ ఏపుగా పెరిగిన చెట్లపై కన్నేసి రాత్రివేళలో కటింగ్ మిషన్‌ల సహాయంతో నరికి రవాణా చేస్తున్నట్లు సమాచారం. ఫారెస్టు అధికారులు పకడ్బంధీ చర్యలు చేపడితే తప్ప అడవులలో పెరిగినచెట్ల సంపద అంతరించిపోతుందని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు.స్తున్నారు చెట్లను నరికిన అనంతరం అడవిలో పర్యవేక్షిస్తూ అధికారులు వాటి మొదల్లకు నెంబర్లు వేస్తూ తమ విధి నిర్వహణను మమ అనిపిస్తున్నారు.

## డిగ్రీ కళాశాలలు బంద్



**ప్రజాపక్షం/దిలావర్పూర్**:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న డిగ్రీ కళాశాలల ఆర్.టి.ఎఫ్ పాత బకాయిలను,విద్యార్థుల ఎంటిఎఫ్ లను గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నాయని,గత కెసిఆర్ ప్రభుత్వం మొండి వైఖరి వల్ల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాత బకాయిలు చెల్లిస్తామని చెప్పిన ఇంతవరకు చెల్లించుకోవడం కళాశాలను నడపలేని పరిస్థితి ఏర్పడుతుందని వేదత్రయ డిగ్రీ కాలేజ్  ప్రిన్సిపాల్ కృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బకాయిలు విడుదలయ్యే వరకు నిరవధిక బందు నిర్వహిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రాజేశ్వర్.అధ్యాపకులు రాంగోపాల్ రెడ్డి, రాజేష్,లక్ష్మ ణ్,అలాగే విద్యార్థులు కూడా స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్** : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ,  అన్నారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ  జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో  పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ



ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ భవన్ ఉడిపి హోటల్ సీజ్

### హోటల్‌ను సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ అనూష




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్** : జగిత్యాల పట్టణంలో గణేష్ భవన్ ఉడిపి హోటల్ ఆదివారం రోజున ఓ మహిళ ఇడ్లీ పార్సిల్ చెపించుకొని ఇంటికెళ్ళి తినే ప్రయత్నంలో దానిలో జెర్రీ కనిపించడంతొ ఒక్కసారిగా షాక్‌కు గురైయ్యారు. ఆమె హోటల్ ఎదుట ఆందోళనకు దిగడంతో ఈ సంఘటన వెలుగుచూసింది. హోటల్ నిర్వహణలో క్లీన్ లైసెన్స్ మరియు క్వాలిటీ నియంత్రణ పూర్తిగా లేకపోవడంతో ప్రజలు ఆగ్రహానికి గురయ్యారు. మహిళ చేసిన ఫిర్యాదుతో పోలీసులు హోటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. దీనిపై సోమవారం రోజున నిబంధనల మేరకు నిర్వాహణ లేకపోవటంతో హోటల్‌ను సీజ్ చేశామని జగిత్యాల ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ అనూష తెలిపారు.

# అత్యుత్తమ సౌకర్యాలతో సింగరేణి ఆసుపత్రి

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్** : కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ విషయంలో అధునాతన పరికరాలు, అత్తుత్తమ సౌకర్యాలతో ప్రైవేట్ హాస్పిటల్‌కు దీటుగా సింగరేణి హాస్పిటల్స్ ఉన్నాయని శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవరెడ్డి అన్నారు. సోమవారం జిఎం ఆర్కె8 డిస్పెన్సరీలో నూతన కారు షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డిస్పెన్సరీలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను సంస్థ కల్పించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా నూతన అంబులెన్స్ షెడ్డును ప్రారంభించుకోవడం అభినందించదగిన విషయమని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు కావలసిన అన్ని వైద్య సదుపాయాలను శ్రీరాంపూర్ ఏరియాలోని రెండు డిస్పెన్సరీలో అందించడం జరుగుతుందని, వీటిని ఉద్యోగులు , వారి కుటుంబ సభ్యులు



సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఎజిఎం ఫైనాన్స్ మురళీధర్, డిజిఎం (పర్సనల్) పి. అరవింద రావు, డివై సిఎంఒ డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్లు మురళీధర్, వేద వ్యాస్, లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# న్యాయవాది మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

**ప్రజాపక్షం, నిజామాబాద్ ప్రతినిధి** : బోధన్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మాజీ సభ్యులు గాదే సత్యనారాయణ మూర్తి చాలా బాధాకరమని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ అన్నారు. న్యాయవాదిగా ఉమ్మడి జిల్లాలో ప్రాక్టీస్ చేస్తూ న్యాయ సేవలు అందించారని కొనియాడారు. మృతికి సంతాప సూచకంగా బార్ సమావేశపు హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్,. మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చాలక్ గా హిందూ సమాజ శ్రేయస్సుకు అవిరల కృషి చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యునిగా న్యాయవాద సమాజానికి అండదండలు అందించారన్నారు. 1964 లో న్యాయవాది బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని సుధీర్ఘ న్యాయప్రస్థానం చేసిన మూర్తి కీర్తి అజరామరమని గౌడ్ పేర్కొన్నారు. మూర్తి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానం ఆమోదించినట్లు సోమవారం కోర్టులలో విధులకు దూరంగా ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్‌రెడ్డి, బార్ ఉపాధ్యక్షులు రాజు, ప్రదాన కార్యదర్శి వసంత్‌రావు, కార్యదర్శి సురేష్ దోన్‌పాల్, కోశాధికారి దీపక్, సీనియర్ న్యాయవాదులు సంగమేశ్వర్‌రావు, కృపాకర్‌రెడ్డి, ఆకుల రమేష్, ఆముదాల సుదర్శన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామస్తులకిచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంఎల్‌సి

**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్** : ఉమ్మడి ఆదిలాబాద జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్ గత కొద్ది రోజుల క్రితం పెంచికల్ పేట మండలంలో కమ్మర్‌గాం గ్రామాన్ని సందర్శించడానికి వెళ్లారు. ఈ సందర్బంగా గ్రామస్థులు నందిగాం గ్రామం నుండి బెజ్జూర్ మండలం హేటిగూడా గ్రామం వరకు ప్రధాన రహదారి కురిసిన వర్షానికి గుంతలు ఏర్పడడం జరిగిందని అతని దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా నడవని పరిస్థితి ఏర్పడిందని రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంఎల్‌సి తన నిధుల నుండి తాత్కాలికంగా రహదారి మరమ్మతులు చేయిస్తానని గ్రామస్థులకు మాట ఇచ్చారు. సోమవారం ఇచ్చిన మాట ప్రకారం ఎంఎల్‌సి దండే విఠల్ ఆదేశాల మేరకు మండల నాయకులు పెంచికల్‌పేట మండలం నుండి గుండెపల్లి గ్రామం వరకు పది లక్షల రూపాయలు ఎసిడిపి నిధుల ద్వారా దెబ్బ తిన్న రహదారికి మొరుము వేసి చదును చేసే పనులు ప్రారంభించారు. ఎంఎల్‌సి కి గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు రాచకొండ క్రిష్ణ, శంకర్‌గౌడ్, కమ్మర్‌గాం మాజీ సర్పంచ్ మధునయ్య, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/నందిపేట్** :నందిపేట్ మండలం లోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను సోమవారం ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబాలను ఓదార్చారు. జీవన్‌రెడ్డి వెంట నందిపేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, నాయకులు ఉన్నారు.

## ఇంటింటికి వెళ్లి ప్రజాగళం కరపత్రాల పంపిణీ..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్** :దిలావర్‌పూర్ మండలంలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా సభను విజయవంతం చేసేందుకు ఇథనాల్ వ్యతిరేక కమిటీ తీవ్రంగా కృషి చేస్తోంది.మండలములోని ప్రతి పల్లె నుండి జనం కదిలే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.విషవాయి పరిశ్రమలను చేపట్టదంటూ,గోదావరికి కిలో మీటర్ల దూరంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మించి కాలుష్యం చేసే విధంగా ప్రయత్నం జరుగుతుందని దానిని రద్దు చేసే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందంటూ ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక కమిటీ తీవ్రస్థాయిలో పోరాటం కొనసాగుతుంది.16న నిర్వహించే ప్రజాగళం భారీ బహిరంగ సభను విజయవంతం చేసే విధంగా ప్రచారం ఈ సభకు ఎంఎల్‌సి కోదండరాం,ప్రొ.హరగోపాల్ హాజరుకానున్నారు.ప్రజా సంఘాలు వామపక్షవాదులు పూర్తిస్థాయిలో మద్దతు తెలపడంతో మరింత బలం పుంజుకుంది.ఇంత ఉధృతంగా చేస్తున్నప్పటికీ ఇథనాల్ పరిశ్రమ పనులు మాత్రం ఆపకపోవడం పట్ల మరింత విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలు, పరిశుభ్రతపై కళా ప్రదర్శన



**ప్రజాపక్షం/కోనరావుపేట** : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదే విధంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడురి సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర, శ్రీలత, అనుమల శిరీష, గ్రామప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/లోకేశ్వరం** :మండలంలోని రాజుర గ్రామంలోని డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యము కేంద్రాన్ని ఏఈఓ మౌనిక గ్రామ వీడిసి చైర్మన్ ప్రవీణ్ కుమార్,రైతులు నాయకులు పాల్గోని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఈఓ మౌనిక మాట్లాడుతూ రైతులు వరి ధాన్యము కేంద్రానికి తీసుకురావాలని దళారులను నమ్మి మోసపోవద్దు అని వరి సెంటర్ నిర్వాహకులు రైతులకు సరైన సదుపాయాలు కల్పించాలని తదితర సూచనలు తెలియజేశారు.అలాగే ఏ గ్రేట్ ధాన్యానికి 2320 బి గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం ధర కల్పిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్తా గౌడ్,ఎంపీటీసీ మాజీ నరసవ్వ పోతన్న నాయకులు నల్ల రమేష్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.s

## హైందవ ధర్మ రక్షణలో భాగస్వాములు కావాలి

### పాల్వాయి హరీష్‌బాబు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** జనాతన హైందవ ధర్మ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సిర్పూర్ ఎంఎల్‌ఎ డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం విలేజ్ నెం. 12లో నిర్వహించిన రావణ ధహనోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంల్‌ఎల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సనాతన హైందవ ధర్మ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, తెలంగాణ రాష్ట్రంలో రామ రాజ్య స్థాపన జరగాలని ఆకాంక్షించారు. అనంతరం రామ బాణాన్ని విడిచి రావణ దహనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు,పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**ప్రజాపక్షం/సోన్ :**మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో ఎఫ్ఎస్‌సిఎస్ ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం చైర్మన్ ధర్మాజీ రాజేందర్ ప్రారంభించారు.మీరు మాట్లాడుతూ రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,రైతులందరూ దీన్ని వినియోగించుకోవాలని అన్నా రు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు,డైరెక్టర్లు వీడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా మద్యం అమ్మకాలు....

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** జగిత్యాలజిల్లాలో దసరాపండుగసందర్భంగా గత 13 రోజులుగాభారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. 13 రోజుల్లో 21,455 కాటన్ల విస్కీ అమ్మకాలు, 51,422 బీరు కాటన్లఅమ్మకాలుజరిగాయి. రూ.24, 56,89,673 అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే.. ఈ సంవత్సరం రూ.3,90,24,803 విలుల గల మద్యం అమ్మకాలు ఎక్కువగా జరిగాయని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సోమవారం రోజు సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగ శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి..



**ప్రజాపక్షం/నేరడిగొండ :**నేరడిగొండ మండల కేంద్రంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సంగేపు బొర్రన్న,మాట్లాడుతూ ఖరీఫ్ పంటలు ముగిసి రబీ పంటల పనులు కొనసాగుతున్న తరుణంలో ఇప్పటికీ ప్రారంభం కానీ రైతు భరోసా నిధులు రైతులకు అందని ద్రాక్ష గానే మిగిలిందని అన్నారు.రబి పంటల కొనసాగుకు రైతుల వద్ద పెట్టుబడి లేక ప్రైవేట్ వ్యాపారులే దిక్కయ్యారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు రైతు భరోస నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నెంబర్ 567 ప్రకారం ప్రతి రైతుకి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పట్టా పాస్ బుక్ ఆధారంగా రుణ మాఫీ చేస్తామని చెప్పి ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల పేరిట పలు గ్రామాలలో వ్యవసాయ అధికారులతో సర్వే చేయిస్తున్నారని ప్రభుత్వం రైతులను అర్థం చేసుకోవాలని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ కోసం ఎదురుచూసే పరిస్థితి ఉందని,ఇప్పటికైనా రైతులకి ఆర్థిక భరోసా కల్పించే విధంగా రైతులు తీసుకున్న అప్పులకు రుణమాఫీ చేయాలని రబీ పంటల కైనా రైతు భరోస నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆయనతో పాటు రైతులు బిక్కు,జంగు,గోవర్ధన్,లింగన్న,పరమేశ్వర్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** వివిధ సమస్యలు పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై అధికారుల సమన్వయంతో పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుంటామని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. 7 భూ సమస్యలు, 3 ఆహార భద్రత, 2 పెన్షన్, 10 ఇతర సంబంధిత దరఖాస్తులు అందాయని, క్షేత్రస్థాయిలోపరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసే వరకు కళాశాలలు బంద్

### డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం




**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాలుగా కళాశాలలకు ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో పూర్తిగా ఈ పథకంతో నడిచే రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలు ఆర్థిక ఇబ్బందుల్లో వున్నాయని, జీతాల చెల్లింపు, భవనాల అద్దెలు, వడ్డీల చెల్లింపు నిర్వహణ కూడా కష్టంగా వుందని తమకు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని అధికారులు, మంత్రులు అందరినీ కలిసి ఎన్ని సార్లు అడిగినా కనీస స్పందన లేదని ముఖ్యమంత్రి కలుద్దాం అని ఎన్ని సార్లు ప్రయత్నించినా సమయం ఇవ్వకపోవడంతో అన్ని ప్రయత్నాలు చేసిన తరువాత చివరగా కళాశాలల నిరవధిక బందుకు డిగ్రీ కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ పిలుపు ఇవ్వడంతో జగిత్యాల జిల్లాలో అన్ని డిగ్రీ కళాశాలలు బందులో పాల్గొన్నాయి. ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యే వరకు కళాశాలలు తెరవబోమని డిగ్రీ కళాశాలల జగిత్యాల జిల్లా అధ్యక్షులు పోతని ప్రవీణ్ మరియు జిల్లా డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తెలిపారు.

## నిరుద్యోగ అభ్యర్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యం...

### పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి డా.రాపాలరాజు

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** పట్టభద్రులు అందరు ఆదరించి గ్రాడ్యుయెట్ ఎంఎల్‌సిగా గెలిపిస్తే నిరుద్యోగులకు , నిరుద్యోగుల పిల్లలను కార్పోరేట్ పాఠశాలలో కళాశాలలో చదివించలేని తల్లిదండ్రులకు అండగా ఉంటానని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎంఎల్‌సి ఎన్నికల్లో తానని గెలిపించాలని ఎంఎల్‌సి అభ్యర్థి డా.రాపాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి అభ్యర్థి డా.రాపాలరాజు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ ముద్దబిడ్డనని, అక్టోబర్ 2021న గవర్నర్ తమిళి సై చేతులమీదుగా పీచ్‌డి అవార్డును అందుకున్నాట్లు తెలిపారు. లయోలా కాలేజ్ ఆఫ్ ఎడ్యుదేషన్ కరీంనగర్‌లో 8 సంవత్సరాలుగా అధ్యా పకుడిగా తన సేవలను బీఈడి విద్యార్థులకందించి వారిలో ఉత్తమ అధ్యాపకుడిగా చెరుగని ముద్రను వేసినట్లు తెలిపారు.

పీచ్‌డి తరువాత సూర్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ జగిత్యాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేల సంఖ్యలో విద్యార్థులను, అధ్యాపకులను, స్నేహశీలులను , శ్రేయోభిలాషులను కలిసిన గొప్ప వ్యక్తిగా , మీరందరి మద్దతుతో గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి బరిలో నిలబడుతున్నందున అందరు ఆదరించి తానని పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

## మంత్రాలు చేస్తున్నాడని వ్యక్తిపై దాడి



**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధిః** కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మంత్రాలు చేస్తున్నాడని ఒకరిపై దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. అడ్లూర్ గ్రామానికి చెందిన గడ్డమీది సాయిలు మంత్రాలు చేస్తున్నాడనే ఉద్దేశ్యంతో అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గతంలో దాడి చేశారు. అప్పటి నుండి ఆయన కామారెడ్డిలో నివాసం ఉంటున్నాడు. ఆదివారం సంఘటన జరిగి సోమవారం వెలుగులోకి వచ్చింది. ఆదివారం రాత్రి తన ఇంట్లో ఉన్న సామాన్లు తెచ్చుకునేందుకు ఊరికి వెళ్ళాడు. కామారెడ్డికి తిరిగి వచ్చే క్రమంలో కొందరు వ్యక్తులు అడ్డగించి దాడి చేశారు. ఈ దాడిలో తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించారు. దేవునిపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాధితునిపై కర్రలతో దడి చేసిన వెంపల్లి రాజు, లక్ష్మణ్, గడ్డమీది శేఖర్, స్వామి, వీరిపై కేసు నమోదు చేసినట్లు దేవునిపల్లి ఎస్సై తెలిపారు.

## గుంతల రహదారికి మరమ్మతులు ఎప్పుడో....



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మం డలంలోని ముత్యంపేట గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై భారీగా గుంతలు ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా మరమ్మత్తులకు మాత్రం మోక్షం కలగడం లేదు. ఈ రహదారి వెంబడి నిత్యం నిర్మల్ మల్లాపూర్ ఖానాపూర్‌లతో పాటు నిత్యం వేలాదిగా వాహనాలు ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాగే హుస్సేన్ నగర్ గ్రామంలో సైతం ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున గుంతలుఏర్పడినప్పటికి తాత్కాలిక మరమ్మత్తులకే పరిమితం అయింది. చాలా సందర్భాల్లో ఈ రెండు చోట్ల ప్రమాదాలు జరిగి పలువురు గాయాలపాలైనప్పటికి ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదని శాశ్వత పరిష్కారం చూపి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## కొనసాగుతున్న నిరాహార దీక్షలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** సిరిపూర్ సొసైటీకి చెందిన ఆస్తులు కాపాడాలని పిఎసిఎస్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. తాము 10 రోజుల నుండి నిరసన దీక్ష చేస్తున్న సంబందిత అధికారులకు కనువిప్పు కలగడం లేదని, అధికారులు ఇలా కక్ష్య సాధింపు చర్యలకు దిగడం సమంజసం కాదని అన్నారు. పాలకవర్గం సభ్యులు సంఘ అభివృద్ధికి పాటుపడితే తమకే నోటీసులు జారీ చేసి, గతంలో జరిగిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఇలా చేస్తున్నారని ఆరోపించారు. అధికారుల తీరును వ్యతిరేకిస్తూ వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు రైతులు తదితరులు ఉన్నారు.

## కళాశాలల నిర్వహణ భారంగా మారింది..

**ప్రజాపక్షం/కుంటాల :**రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడం వలన కళాశాలల నిర్వహణ భారంగా మారిందని టీపీడీపీఎంఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోయి సాయిలు పేర్కొన్నారు.అధ్యాపకుల జీతాలు,భవనాల అద్దె,కరెంట్ బిల్లులు, నిర్వహణ కు అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించే వరకు రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కాలేజీలు నిరవధిక బంద్‌కు టీపీడీపీఎంఏ పిలుపు నిచ్చిందన్నారు.విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలల నిరవధికబంద్‌కు సహకరించాలని కోరారు.

## మహిళ కమీషన్ చైర్మన్‌కు మార్కెట్ పాలకవర్గం సన్మానం



**ప్రజాపక్షం/రామడుగుః**రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదను సోమవారం గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం వెదిర గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి డైరెక్టర్లు మేకల కుమారస్వామి, తొర్రికొండ నారాయణ, జక్కుల బాబు, పొన్నం కనుకయ్య, బదుగు ఎల్లయ్య, పోడేటి శంకరయ్య, కంది వేణుగోపాల్‌రెడ్డి, మోలుగూరి రాజశేఖర్, పురంశెట్టి లక్ష్మణ్, కుంబాల రాజేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, మాజీ ఎంపిపి జవ్వాజి హరీష్, కోల రమేష్, మాజీ ఎంపిటిసి రత్నాకర్, శనిగరపు స్వామి, నేరెళ్ల స్వామి, నేరెళ్ల మారుతి, సంతోష్ రెడ్డి, మీసాల శంకరయ్య, కార్యకర్తలున్నారు.

# పట్టభద్రుల ఎంఎల్‌సిగా మహిళకు అవకాశం కల్పించాలి

## టిపిసిసి అధ్యక్షుడిని కోరిన

## మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తు ప్రజా జీవితంలో కొనసాగుతున్న సీనియన్ మహిళ నాయకురాలైన తానకు త్వరలో జరిగే పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో పార్టీ అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను మాజీ సర్పంచ్, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కోరారు. ఈమేరకు శోభారాణి టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌ను సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్ట భద్రుల ఎంఎల్‌సి ఎన్నికల అభ్యర్థి విషయంలో పార్టీ ఒక కమిటీ వేస్తుందని అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థి ఎంపిక చేస్తామని, పార్టీ కోసం కష్ట పడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని టీపిసిసి అధ్యక్షులు చెప్పారని శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఏడాదిలో జరుగబోయే కరీం నగర్ మెదక్‌నిజమాబాద్‌ఆదిలాబాద్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు జరుగనున్నాయని దానిలో పోటీకి పార్టీ సహకరించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. మహిళాగా మూడు దశాబ్దాలుగా పార్టీకోసం కష్టపడుతున్న తానకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించాలని టీపిసిసి అధ్యక్షుడిని విజ్ఞప్తి చేశానన్నారు. మాది రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబమని తెలిపారు. తాన భర్త కరుణాకర్‌రెడ్డి 19881995 వరకు బతికేపల్లి సర్పంచ్‌గా, 20001 2006 వరకు జగిత్యాల జిల్లా పెగడపల్లి ఎంపీపీ పనిచేశారని గుర్తు చేశారు. తాను కూడా 19952000 వరకు పెగడపల్లి జడ్పీటీసిగా, 20192024 వరకు పెగడపల్లి మండలం సర్పంచ్‌గా ప్రజా జీవితంలో ఉన్నామని వివరించారు. ప్రసుతం రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఇచ్చి కార్యక్రమంలో పాల్గోంటూ, పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఏనాడు నామినేటెడ్ పదవుల కోసం ఆరాటపడలేదని , సీనియర్ కాంగ్రెస్ నాయకురాలిగా, కాంగ్రెస్ పార్టీలో కష్టపడే మహిళ నేతగా రాబోయే పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరుతూ టీపిసిసి అధ్యక్షుడిని కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు శోభారాణి తెలిపారు

## అంగరంగా వైభవంగా బతుకమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బతుకమ్మ వేడుకలు అంగ రంగవైభవంగాఘనంగాజరిగాయి. మండలంలోని గ్రామాల్లో మంగెల, కండ్లపెల్లి, చర్లపెల్లి పలు వీధిలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు చిన్న పెద్ద అందరూకలిసి తంగేడు పువ్వు , గునుగు పువ్వు, బంతిపూలు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి , వివిధ ఆకృతులలో బతుకమ్మను తయారుచేశారు. అందసాంప్రదాయ దుస్తులను ధరించి, డీజే సౌండ్ చప్పట్లతో పోయిరావమ్మా బతుకమ్మ మళ్లీ రావమ్మ అంటూ పాటలు పాడుతూ దాండియా ఆడుతూ సరదాగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. పూలను పూజించే సాంప్రదాయం ఒక మన తెలంగాణ మాత్రమే ఉంది. పూలు ప్రకృతి ఇచ్చిన వరంగా స్వీకరిస్తారు. బడుగు బలహీన వర్గాల తేడా లేకుండా అంతాకలిసిసమిష్టిగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైనదిగాభావిస్తారు.పెతర మావాస్యరోజున బతుకమ్మ వేడుకలు ప్రారంభమయిదసరా తరువాత ఘనంగాబతుకమ్మ సాగనంపే కార్యక్రమంలో భాగంగా బతుకమ్మను పేర్చి పసుపుతో గౌరమ్మను తయారుచేసి దేవతగాపూజిస్తుఆడవారు అందరు గౌరమ్మను అంటే పసుపును మహిళలు ఒకరిఒకరు పెట్టుకుంటూ వివిధ రకాల తీపి పదార్థాలను చేసి దానిని అందరూ ఒకరిఒకరుతినిపించుకుంటూసంతోషంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునే సాంప్రదాయం తెలంగాణ బతుకమ్మ... .

**సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని గ్రామాలలో సోమవారం బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలను పేర్చి బతుకమ్మను తయారు చేసి డీజే సౌండ్ తో ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం జరిగింది. అధికారులు బతుకమ్మ వేడుకలకు చెరువుల వద్ద, వాగుల వద్ద, లైట్ సెట్టింగ్ ఘాట్ల తదితరల ఏర్పాట్లు చేశారు.

## కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వవిప్ అడ్లూరి



**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన నాయి బ్రహ్మణ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల గంగారాం, ముత్యాల తిరుమల గొల్లపల్లి మండల కేంద్రంలో గడ్డం జలంధర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం రోజున ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం గొల్లపల్లి పట్టణానికి చెందిన చిర్ర దిలీప్ అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకుని వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరికి ఆర్థిక సాయం అందజేత..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**సారంగాపూర్ మండలానికి చెందిన ప్రజాపక్షం రిపోర్టర్ రామచంద్ర గౌడ్ కు శనివారం రోజు రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.చికిత్స కోసం రూ.లక్షలు అవసరం అవుతుందని,దాతలు ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యులు,జర్నలిస్టు కోరుతున్నారు.నవభారత్ వెల్ఫేర్ సొసైటీ తరుపున నిన్న బైక్ ఆక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడిన ఏనుగంటి రాంచందర్ గౌడ్ కి మా నవభారత్ వెల్ఫేర్ సొసైటీ నుండి 50000/ రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.సారంగాపూర్ ఎస్.ఎస్.సి బ్యాచ్ 20022003 వారు కూడా 22 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.తలకు తీవ్రమైన గాయాలతో,ఆపరేషన్ కోసం 10 లక్షల రూపాయల అవసరం ఏర్పడింది.పేద కుటుంబం సహాయం కోసం ఎదురుచూస్తోంది.దాతలు తమ సహాయాన్ని జీపై,ఫోన్‌పై నెంబర్ 8885013554 కు పంపవలసిందిగా కోరారు.

## నిధులు విడుదల చేసేవరకు కళాశాలలు తెరువబోం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడంలేదని నిరసిస్తు చేపట్టిన డిగ్రీ కళాశాలల బంద్ జగిత్యాలలో విజయవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాలుగా కళశాలలకు ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో పూర్తిగా కళాశాలలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాలల యూనియన్ అధ్యక్షులు పోతని ప్రవీణ్ పేర్కోన్నారు. జీతాల చెల్లింపు, భవనాల అద్దెలు, వడ్డీల చెల్లింపు, నిర్వహణ కూడా కష్టంగా ఉందని తామకు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని అధికారులు, మంత్రులను కలిసి ఎన్నిసార్లు అడిగినా కనీస స్పందనా లేదని ఆయన వాపోయారు. ముఖ్యమంత్రిని కలుద్దామని ఎన్నిసార్లు ప్రయత్నించిన సమయం ఇవ్వకపోవడంతో అన్ని ప్రయత్నాలు చేసిన తరువాత చివరగా కళాశాలల నిరవధిక బంద్‌కు డిగ్రీ కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. జగిత్యాల జిల్లాలో అన్ని డిగ్రీ కళాశాలలు బంద్‌లో పాల్గొన్నాయని తెలిపారు. నిధులు విడుదల అయ్యే వరకు కళాశాలలు తెరువబోమని అధ్యక్షులుపోతానిప్రవీణ్,కళాశాలలయజమాన్యాలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 2002లో చదివిన పదవ తరగతి బ్యాచ్‌పూర్వ విద్యార్థులు 22 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్నిమండల కేంద్రం శివారులోని ధర్మారం వెంకటేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపంలో ఘనంగా జరుపుకున్నారు. అంతకుముందు పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లి వారు చదువుకున్న తరగతి గదులను సందర్శించి చదువుకున్న రోజుల్లోని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం మహిళా విద్యార్థినిలు బతుకమ్మ పేర్చి, పరుగు, బెలూన్ ఆటలు ఆడి అందరూ కలిసి ఆటపాటలతో అనందంగా చిందులు వేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు కలిసి సహపంక్తి బోజనాలు చేసి ఆనందంగా గడిపారు. 22 ఏళ్ల తరువాత ఆత్మీయ కలయిక విజయవంతమైన సందర్భం, ఈ విజయానికి సహకరించిన మిత్రులందరికి దన్యవాదాలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010 2011 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సోమవారం రోజున ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో ఉన్న మధుర జ్ఞాపకాలను తలచుకుని ఆడుతూ పాడుతూ సరదాగా గడిపారు. తదనంతరం తమకు బోధించిన ఉపాద్యాయులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు కోనపూర్, పెంబట్ల శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలోని కోనేరు వద్ద బతుకమ్మలను నిమజ్జనం సీత జడల సిరి సంపదలు, గునుగుపూల గుబాలింపులు, కట్ల పూలు విరిసిన కమనీయ దృశ్యాలు, కొత్త బట్టలు కట్టి అతివల కోటి ముచ్చట్లు, సత్తు పిండి సద్దులతో కమనీయంగా సాగిన పూల జాతర నేటితో పరిసమాప్తమైంది. గడపగడపకు పూజలందుకున్న గౌరమ్మలు గంగమ్మ ఒడిని చేరాయి. మళ్లొచ్చే ఏడాది మళ్లీ రావమ్మా అంటూ మహిళలు ముక్తకంఠంతో బతుకమ్మను సాగనంపారు. తెలంగాణ సంస్కృతికే తలమానికంగా నిలిచి తొమ్మిది రోజుల పాటు ఆట పాటలతో సాగిన బతుకమ్మ పర్వంలో చివరి ఘట్టమైన సద్దుల సంబరాలు సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఊరు వాడా పల్లెల్లో బతుకమ్మ పాటలతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, మాజీ ఎంపిపి కోలా జెమున శ్రీనివాస్, ఎస్సై దత్తాత్రి, మాజీ సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న, ఆకుల జెమునా రాజారెడ్డి, తొడేటి శేఖర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ తోట లక్ష్మి , మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ సిబ్బంది లక్ష్మి రాజం, రజనీ కాంత్, అర్చకులు మహిళలు పాల్గొన్నారు.

**మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను మహిళలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ మేరకు సోమవారం మహిళలు తీరొక్క పూలతో రంగు రంగులుగా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో నృత్యాలు చేస్తూ నెత్తిన బతుకమ్మను ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేసి వెళ్లిరావమ్మ బతుకమ్మ అంటూ సాగనంపారు. ఈ కార్యక్రమాలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/బిచ్కుందః** మండలంలోని కందర్‌పల్లి గ్రామానికి చెందిన భరాస సీనియర్ నాయకులు నర్సింలు ఇటీవల పరమపదించారు. విషయం తెలుసుకున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే సోమవారం నర్సింలు ఇంటికి వెళ్ళి వారి కుటుంబీకులను పరామర్శఇంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ ఎన్.రాజు శ్రీహరి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రావుదేశాయి, బస్వరాజ్‌పటేల్, మల్లికార్జున్‌పటేల్, రాములు తదితరులున్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**ప్రజాపక్షం/బిచ్కుందః** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమల్‌కిషోర్, కట్టడ్, అస్పత్‌వార్ వినోద్, పాషాసేట్, రాజు సేట్, జుక్కల్ మండల అధ్యక్షుడు సంజుపటేల్, మద్నూర్ ఏఎంసీ చైర్మెన్ సంగమేశ్వర్, జుక్కల్ మాజీ ఎంపీపీ లక్ష్మణ్‌పటేల్, గుల్ల మాజీ సర్పంచు విఠల్‌పటేల్, పుల్లెని విఠల్ తదితరులు పాల్గొన్నారు